
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY


పల్లె ప్రజల్లో అన్నివిధాలా వెలుగు నింపాలని కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోంది. ఇందు కోసం ప్రతి పంచాయతీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఎంపిక చేసింది. ఈ స్కూళ్లలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విజయ వంతమైంది. పాఠశాల ఆవ రణలో పచ్చదనంతో పాటు క్రీడా మైదానం, క్రీడా పరికరాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రహరీ, ఇంకా అన్ని హంగులతో తీర్చిది ద్దేందుకు ప్రణాళికలు రచించి ముందడుగు వేసింది. నాణ్యమైన విద్యను అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ముందడుగు వేశారు. జిల్లాలో 400 పాఠశాలలు ఎంపిక చేశారు.


కోటకొండ ఉన్నత, మాడల్ ప్రైమరీ స్కూలు

పంచాయతీకో మోడల్ ప్రైమరీ స్కూలు

నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

- సకల సౌకర్యాలతో ఏర్పాటుకు చర్యలు
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విశేష కృషి
- జిల్లాలో 400 పాఠశాలలు ఎంపిక


విద్యార్థులతో ఉపాధ్యాయుడు ఇద్రుస్

రుద్రవరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూలు ఎంపిక చేసింది. ఈ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటుంది. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ పాఠశాలల్లో 1వతరగతి నుంచి 5వతరగతి వరకు విద్యాభ్యాసం ఉంటుంది. పాఠశాలల్లో అన్నిహంగులు, సౌకర్యాలతో నిర్మించడమే లక్ష్యం. ప్రభుత్వం 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో విద్యార్థులు పాఠశాలలకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. వీటిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం 1 నుంచి 5వరకు ఒకే పాఠశాలలో విద్యనభ్యసించే విధంగా 3, 4, 5 తరగతులను ఇక్కడే విలీనం చేసింది.

అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు..

మోడల్ ప్రైమరీ స్కూళ్లలో సకల సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో కూటమి ప్రభుత్వం వి జయవంతమైంది. పాఠశాల ఆవరణంలో పచ్చదనంతో పాటు క్రీడామైదానం, క్రీడా పరికరాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రహరీ, ఇంకా అన్నిహంగులతో తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచించి ముందడుగు వేసింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 5వరకు విద్యనందించేందుకు ప్రణాళిక రూపొందించింది.

60 మంది విద్యార్థులు దాటితే...

ప్రాథమిక పాఠశాలల్లో 60మంది విద్యార్థులు దాటితే మోడల్ ప్రైమరీ స్కూలు కింద ఎంపిక చేశారు. హెచ్‌ఎంతో పాటు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు నియమిస్తుంది.

ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించే విధంగా బోధన చేయాలి. ఈవిద్యా సంవత్సరంలో ఈవిధానం ప్రారంభమైంది. నాణ్యమైన విద్యను అందించేందుకు మంత్రి నారా లోకేశ్ విశేష కృషిచేశారు.

జిల్లాలో 400 పాఠశాలల ఎంపిక

జిల్లాలో మోడల్ ప్రైమరీ స్కూలు కింద సుమారు 400 పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలలో ఒక హెచ్‌ఎం, నలుగురు ఉపాధ్యాయులుంటారు. విద్యార్థుల సంఖ్య 120 దాటితే ఐదు మంది ఉపాధ్యాయులు ఒక హెచ్‌ఎం విధులు నిర్వహిస్తారు. ఇక్కడ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధనను అందిస్తున్నారు.


కోటకొండలో పాఠశాల ఆవరణలో చింత చెట్టు కింద అరుగు ఇలా



ఉత్తమ మార్కులు సాధించేలా..

యల్లావత్తుల మెయిన్ పాఠశాలను మోడల్ ప్రైమరీ స్కూలుగా ఎంపిక చేయబడింది. ఈ పాఠశాలల్లో 1 నుంచి 5 వతరగతి వరకు 91మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రతి విద్యార్థికి అన్నివిధాలా విద్యనుబోధించి ఉత్తమ మార్కులు సాధించేలా కృషి చేస్తున్నాం.

● ఇద్రుస్, హెచ్‌ఎం, మోడల్ ప్రైమరీ స్కూల్, యల్లావత్తుల

18 పాఠశాలలు ఎంపిక



రుద్రవరం మండలంలో మోడల్ ప్రైమరీ పాఠశాలల కింద 18పాఠశాలలు ఎంపిక చేయ బడ్డాయి. ఈ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకున్నాం.

● లక్ష్మి, ఎంఈవో-2, రుద్రవరం

ప్రజలు ఆందోళన చెందవద్దు

● డీఎంహెచ్‌వో వెంకటరమణ



నంద్యాల హాస్పిటల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదని, ఆందోళన చెందవద్దని డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్.వెంకటరమణ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఈ వ్యాధి లక్షణాలు కలిగిన కేసులు ఏమీ నమోదు కాలేదన్నారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని కీటకం ద్వారా ఈవ్యాధి వస్తుందని అన్నారు. తలనొప్పి, జ్వరం, కీళ్లనొప్పులతో వంటివి ఈ వ్యాధి లక్షణాలని, అలాంటివారు స్థానిక పీహెచ్‌సీల్లో చికిత్స పొందవచ్చన్నారు. పొలాల్లో, పశువుల పాకల్లో ఇలాంటి కీటకాలు ఉండవచ్చని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కీటకం కుట్టడంతో శరీరంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయని, వాటిని గుర్తించి వెంటనే చికిత్స చేసుకుంటే ఎలాంటి ప్ర మాదం ఉండదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ వ్యాధిపై అవగాహన కల్పించామన్నారు. పీహెచ్‌సీల్లో ఈ వ్యాధికి చికిత్స చేసేందుకు సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

●ఎస్పీ సునీల్ షెరాన్


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

నంద్యాల టౌన్ డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని ఎస్పీ సునీల్ షెరాన్ అన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు సరియైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. కడప నుంచి నంద్యాలకు, విజయవాడకు వెళ్లే, కర్నూలు నుంచి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి వారి వద్ద నుంచి సరియైన పత్రాలు ఉంచుకోవాలని లైసెన్స్‌లు వారికి జరి మానాలు విధించినట్లు తెలిపారు. వాహనదారులకు వారు పాటించాల్సిన విధి విధానాలను, పరిమితికి మించి లోడ్, రాంగ్‌రూట్‌లో వెళ్లడం, అతిగా ప్రమాణికులను ఎక్కుంచుకోవడం వంటి వాటిపై చర్యలు తీసుకుం టామన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు.

14 నుంచి ఇంధన వారోత్సవాలు

● ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్



కల్లూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14 నుండి 20 వరకు ఇంధన వారోత్సవాలు జరుగుతాయని ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. డిస్కం పరిధిలోని 9 జిల్లాలో 14 నుండి ఇంధన పరిరక్షణపై 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిసెంబరు 14 నుండి 19 వరకు వివిధ జిల్లాల పరిధిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా డిసెంబరు 14, 15 తేదిల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు, 15న వినియోగ దారులు, విద్యార్థులతో అధికారులు ర్యాలీ, 16న ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఇంధన పరిర క్షణ-ఆవశ్యతకత అంశంపై క్విజ్, వక్తృత్వపు పోటీలు, 17న ఆధునిక సాంకేతికతతో వీధిదీపాల నిర్వహణ, 18న స్వయం సహాయక బృందాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలకు వర్క్‌షాప్, 19న గ్రామీణ విద్యుత్ వ్యవసాయ వినియోగదారులకు. ఆక్వా రైతులకు ఇంధన పరిరక్షణ, విద్యుత్, నీరు, వినియోగం, పంపుసెట్లు నిర్వహణపై కళాజాతా తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

ఆర్‌యూలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు అర్బన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆర్‌యూ(రాయలసీమ యూనివర్సిటీ) డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ ఎన్ .నరసింహులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ కళాశాలలో మేనేజ్‌మెంట్ కోటాలో మిగిలిన సీట్లకు ఈ ప్రక్రియలో భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న ఏపీపీజీ సెట్-2025లో అర్హత సాధించిన, పీజీసెట్‌కు హాజరు కాని విద్యార్థులు ఈనెల 9వ తేదీ లోపు వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో నిర్ణీత దరఖాస్తుతో పాటు, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. 10న ఒరిజనల్స్ సర్టిఫికెట్లతో పాటు హాజరై రిజిస్ట్రేషన్ ట్యూషన్ ఫీజులను ఆదే రోజు చెల్లించాలని వివరించారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

9న జాబ్ మేళా

నంద్యాల నూనెపల్లె, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నంద్యాల జ్ఞానపురంలోని నేషనల్ ఐటీఐ కళాశాలలో ఈనెల 9న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కల్యాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, ఇంటర్ పూర్తిచేసి 18-35 వయస్సు గల నిరుద్యోగులు అర్హులని, ఆసక్తి గలవారు సంబంధించిన ధ్రువపత్రాలు, ఫొటోస్ తీసుకొని హాజరు కావాలని పేర్కొన్నారు. క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లిమిటెడ్ కంపెనీల్లో ఉద్యోగ ఖాళీలున్నట్లు వివరించారు. కొన్ని ఉద్యోగాలకు టూవీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పక అవసరమని సూచించారు.

వైభవంగా మహా నందీశ్వరుడి పల్లకీ సేవ


మహానందిలో పల్లకీ సేవ నిర్వహిస్తున్న వేదపండితులు

మహానంది, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ ఉత్సవంను ఆలయ వేదపండితులు ఘనంగా నిర్వహించారు. కల్యాణ మంటపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఆశీనులు చేశారు. వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల శివ నామస్మరణతో పల్లకీ సేవ కొనసాగింది. కార్యక్రమంలో ఇన్‌చార్జి పర్యవేక్షకుడు పసుపుల సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతలో మోడల్
● క్రమశిక్షణకు పెట్టింది పేరు ● పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత
● కలెక్టరు నుంచి అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్
6

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి
- 'మెగా పీటీఎం 3.0'లో ప్రజాప్రతినిధులు అధికారులు


అవుకు: మెగా పీటీఎంలో మాట్లాడుతున్న మంత్రి బీసీ

నంద్యాల, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పీటీఎం 3.0 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సందడిగా సాగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆయా పాఠశాలలు సందడిగా మారింది. వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అవకాశాలను విద్యార్థులు అందిపు చ్చుకుంటేనే మంచి జీవితం ఉంటుందని సూచించారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువును ప్రోత్సహించాలన్నారు. ఆయా ప్రాంతాల నాయకులు, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు. ముందుగా ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెగా పీటీఎంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.


చాపిరేవులలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి ఫరూక్

హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ (పీటీఎం) మీట్‌లో మంత్రి ఫరూక్, డీఈవో జనార్దన్‌రెడ్డి, అవుకు జడ్పీ ఉన్నత పాఠశాల, బనగానపల్లె మండలం కొండపేటలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. ఉయ్యాలవాడ కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో డీఈవో పాల్గొన్నారు. చాగలమర్రిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ రాజకుమారి, డోన్ పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, హాజరయ్యారు. పాములపాడు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, మహానంది మండలం ఎం. తిమ్మాపురంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన మెగా పీటీఎంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఉయ్యాలవాడ కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో డీఈవో పాల్గొన్నారు.



చాగలమర్రి బాలుర పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధంకండి: ఈవో

- వైదిక కమిటీ, అధికారులకు కీలక సూచనలు
- యాత్రికుల అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు
- ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు


సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల మహా క్షేత్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయడానికి ఆలయ విభాగాధిపతులు సిద్ధం కావాలని ఈవో శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు 11 రోజులపాటు జరగనున్న బ్రహ్మోత్సవాల్లో భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకో వాలని సూచిస్తూ శుక్రవారం వైదిక కమిటీతోపాటు ఇంజనీరింగ్ అధికారులు, ఏఈవోలు, పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రంలో రద్దీ పెరుగుతున్నందున గత యేడాదితో పోల్చుకుని మరో 30శాతం వసతుల కల్పన మెరుగుపర్చాలని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్లకు నిత్యం జరిగే కైంకర్యాలను ఆలయ సాంప్రదాయం ప్రకారం సమయపాలన పాటిస్తూ శాస్త్రోక్తంగా నిర్వహించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైదిక కమిటీకి సూచించారు. పాదయాత్ర భక్తుల వసతుల కల్పనకు సంబంధిత శాఖల సమన్వయంతో నెలరోజుల ముందుగానే పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర పరిధిలో చలువ పందిళ్లు, శౌచాలయాలు, క్యూలైన్ల మరమ్మతులు, మంచినీటి కుళాయిలు, అల్పాహార పంపిణీ, అన్నప్రసాద భవనాలు, ఉద్యానవనాలు, విద్యుద్దీపాలంకరణ, పుష్పాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్, క్లాక్‌రూంలు, సూచిక బోర్డులు, ప్రధాన కూడళ్లలో సహాయ కేంద్రాలు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేలా పోలీస్‌శాఖ వారితో కలిసి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌కమింగ్ అండ్ అవుట్ గోయింగ్ రూట్‌మ్యాప్ రూపొందిం చడం, టోయింగ్ వాహనాలు, వైద్య శిబిరాలు, అంబులెన్సుల ఏర్పాట్లు, పాతాళగంగ వద్ద రక్షణ కంచ, దుస్తుల మార్చుకునే గదులు, మెట్టమార్గం మరమ్మతుల వంటి మౌలిక వసతుల కల్పనలో రాజీపడకుండా గుత్తేదారులతో నాణ్యమైన పనులు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ నర్సింహారెడ్డి, పీఆర్వో శ్రీనివాసరావు, ఎడిటర్ అనిల్‌కుమార్‌తో పాటు ఏఈవోలు, డీఈలు, అన్ని విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

● డీఆర్వో రామునాయక్


మాట్లాడుతున్న డీఆర్వో

నంద్యాల నూనెపల్లె, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. 5 నుంచి 15ఏళ్ల దాటిన పిల్లలు తమ బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవా లన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రైవేట్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడం, విద్యాసంస్థల్లో ప్రవేశం తదితర అవసరాలకు ఆధార్ కార్డు తప్పనిసరి అన్నారు. ప్రస్తుతం బిడ్డపుట్టిన వెంటనే శిశువుకు కూడా ఆధార్ వచ్చేలా ఏర్పాట్లు చేశారన్నారు. ప్రతి శిశువుకు శిశు యాప్ ద్వారా తల్లిదండ్రుల ఆధార్ వివరాల ఆధారంగా తప్పనిసరిగా ఆధారు నంబరు నమోదు చేయాలన్నారు. ఈ ప్రక్రియను వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో చేపట్టాలన్నారు.

టెండరు నోటీసు

కర్నూలు జిల్లాలోని 2వ APSP బెటాలియన్ లోని శిక్షణా కేంద్రంలో (450) SCTPCS (APSP) శిక్షణార్థులకు మరియు కర్నూలు లోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో (219) SCTPCS (APSP)లకు ఆహారాన్ని అందించడానికి ప్రఖ్యాత మరియు అనుభవజ్ఞులైన క్యాటరింగ్ సర్వీస్ ప్రొవైడర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

పని పరిధి: సమర్థ అధికారం ఆమోదించిన తాత్కాలిక మెనూ ప్రకారం శిక్షణార్థులకు పండ్లతో సహా పరిశుభ్రమైన, పోషకమైన ఆహారం మరియు స్నాక్స్ తయారు చేసి సరఫరా చేయడం.

అర్హత: టెండరింగ్ సంస్థకు ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు లేదా ప్రసిద్ధ ప్రైవేటు సంస్థలకు క్యాటరింగ్ లేదా క్యాంటీన్ సేవలను అందించడంలో ముందస్తు అనుభవం ఉండాలి మరియు చెల్లుబాటు అయ్యే FSSAI రిజిస్ట్రేషన్ మరియు ఇతర అవసరమైన లైసెన్స్‌లను కలిగి ఉండాలి.

వివరణాత్మక నిబంధనలు మరియు షరతులతో కూడిన టెండర్ పత్రాలను 08.12.2025న లేదా అంతకు ముందు కార్యాలయ పనివేళల్లో కమాండెంట్, 2వ బెటాలియన్ ఎపిఎస్‌పి, కర్నూలు కార్యాలయం నుండి పొందవచ్చు.

ప్రీ బిడ్ సమావేశం: ఒక సంక్షిప్త సమావేశం నిర్వహించబడుతుంది.

ఆసక్తి గల బిడ్డర్లకు 09.12.2025న కర్నూలులోని 2వ బెటాలియన్ ఎపిఎస్‌పి కమాండెంట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆసక్తి గల పార్టీల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి హాజరుకావచ్చు. ఆసక్తి గల సంస్థ/పార్టీలు తమ సొంత ఖర్చుతో సమావేశానికి హాజరు కావచ్చు. **ముందుగా ఆఫీస్-ఇన్‌ఛార్జ్(వైస్-ప్రిన్సిపాల్)కి మొబైల్ నంబర్: 9885792439 ద్వారా తెలియజేస్తారు.** పూరించిన టెండర్లను సమర్పించడానికి చివరి తేదీని ప్రీ-బిడ్ సమావేశంలో తెలియజేస్తారు.

ఎటువంటి కారణం చూపకుండానే ఏవైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించే హక్కు క్రింద సంతకందారునికి ఉంది.

తేది: 05.12.2025, ప్రదేశం: కర్నూలు

కమాండెంట్
2వ BN APSP, కర్నూలు

13న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

ఆదోని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు ఆదోనిలోని కోర్టు ఆవరణలో ఈనెల 13న చేపట్టే జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు రెండవ అదనపు జిల్లా న్యాయాధికారి పీజే సుధ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి తెలిపారు. శుక్రవారం జాతీయ లోక్‌అదాలత్ విజయవంతంపై పోలీసులతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి కృషి చేయాల్సిందిగా, అలాగే కేసులను రాజీ చేయడానికి కొన్ని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాజీ ద్వారా ఎక్కువ కేసులను పరిష్కరించాలని కోరారు. అనంతరం న్యాయవాదులతో సమావేశం నిర్వహించి, వారు కక్షిదారులతో మాట్లాడి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో న్యాయాధికారులు యజ్ఞనారాయణ, అర్చన, సుభాష్, శ్రీవల్లి పాల్గొన్నారు.

స్పెషల్ సబ్ జైలు సందర్శన

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేసాద్రి సబ్‌జైలును సందర్శించారు. అక్కడ ఖైదీల వసతులను సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి యజ్ఞ నారాయణ, జైలు విజిటింగ్ న్యాయవాది ఆనంద్, జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహమ్మద్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

వలసలు నివారించాలి

మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్

ఆలూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): వలసలను నివారించాలని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ కోరారు. శుక్రవారం ఆలూరు పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే కర్నూలు జిల్లా అభివృద్ధి చెందలేదని, అందువల్లే నిరుద్యోగులు ఉద్యోగ అవకా శాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పరిశ్రమలు లేక, సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో పంటలు పండక రైతులు, వ్యవసాయ కూలీలు బతుకుదెరువు కోసం వలస వెళ్తున్నారన్నారు. నూతన విద్యా విధానంలో మనువాదాన్ని మూఢనమ్మకాలను, హంతకులను గొప్పవారీగా, దేశ ద్రోహులను దేశ భక్తులుగా, అబద్ధాలను నిజమని చూపిస్తూ పాఠ్యాంశాలలో చేరుస్తున్నారన్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల విధానాలతో అభివృద్ధి పేరిట కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా సాగు భూములను కేటాయిస్తూ రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు సబ్సిడీలు, రుణాలు మాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నలకు మాత్రం ఉచిత ఎరువులు, విత్తనాలు, రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్‌లను పూర్తి చేస్తే రైతులు, వ్యవసాయ కూలీలు వలసలబాటలు ఆగిపోతాయన్నారు. విద్యార్థులకు చదువుకునేందుకు, యువతకు పరిశ్రమలు వస్తే ఉపాధి కలుగుతుందన్నారు. ఆదోనిని జిల్లాగా చేస్తే అభివృద్ధితో పాటు పాలన సౌలభ్యం ఉంటుందన్నారు. పరిసర మండలాలైన ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు నారా యణస్వామి, హనుమంతు, షాకీర్, మైనా, కృష్ణ పాల్గొన్నారు.

స్వచ్ఛతలో మోడల్

- క్రమశిక్షణకు పెట్టింది పేరు
- పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత
- కలెక్టరు నుంచి అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్



పచ్చని వృక్షాల మధ్య రుద్రవరం ఆదర్శ పాఠశాల

రుద్రవరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతలో మోడల్ స్కూల్ ఆదర్శంగా నిలిచింది. క్రమశిక్షణకు పెట్టింది పేరు ఈ పాఠశాల. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. జిల్లాలో స్వచ్ఛత అవార్డుకు ఎంపికైన ఏకైక పాఠశాల రుద్రవరం మోడల్ స్కూల్. ఇక్కడ 6 నుంచి 12వ తరగతి వరకు 603 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2024లో హర్షిత, శశిధర్, హారిక, ఐశ్వర్య అనే విద్యార్థులు నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. 2025లో సంధ్యారాణి, సాయితేజ, నాయక్ అనే విద్యార్థులు ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారు. అక్టోబరు 6న కలెక్టరు రాజకుమారి, డీఈవో జనార్దన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు స్వచ్ఛత అవార్డును అందుకున్నారు.



ప్రతి రోజూ విద్యార్థులకు..

ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కొనసాగింది. ప్రతిరోజూ విద్యార్థులకు హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. తరగతి గదులు శుభ్రత, పాఠశాల ఆవరణలో చెత్త తొలగింపు, చేపట్టారు. పచ్చదనం కోసం 200 మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిషేధంను అమలు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్ఛతపై ప్రతిరోజూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.



కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా స్వచ్ఛత అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు

విద్యతో పాటు వ్యవసాయంపై..

ఆదర్శపాఠశాల విద్యార్థులు వ్యవసాయంపై పరిజ్ఞానం పెంచుకునేందుకు క్షేత్రస్థాయిలో విద్యార్థులను తీసుకెళ్లి సందర్శన చేయిస్తున్నాం. వరి నాట్లు ఎలా వేయాలి, వరి పైరుకు ఏ మందులు వాడాలి, పెట్టుబడి వంటి వాటిపై, పెట్టాలి, పండ్ల తోటలు పెంపకం ఎలా చేయాలన్న దాని పై అవగాహన కల్పిస్తున్నాం. ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంలో ఇలా చేస్తున్నాం.



పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి అవార్డే లక్ష్యం..

వచ్చే ఏడాది రాష్ట్ర స్థాయి స్వచ్ఛత అవార్డు సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకోవాలనే లక్ష్యంగా పనిచేస్తాం. 2025లో జిల్లాస్థాయి అవార్డుకు ఎంపికై అవార్డు అందుకోవడం బాధ్యత పెంచింది. జిల్లాస్థాయిలో కలెక్టరు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది.



- నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాల, రుద్రవరం



ఆదర్శ పాఠశాలలో డ్రస్ కోడ్‌తో ఉన్న విద్యార్థులతో ఇలా..

విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్

ఆలూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యారంగ పరిరక్షణ కు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్‌లో ఎస్ఎఫ్ఐ 50వ స్వర్ణోత్సవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ప్రతినిధుల సభ జరిగింది. అంతకముందు ఎస్ఎఫ్ఐ జెండాను సాయి ఉదయ్ ఆవిష్కరించారు. అసువులుబాసిన వీర నాయకులు భగత్‌సింగ్, సీతారామ్ ఏచూరి, మాజీ మండల కార్యదర్శి గోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ యువత, విద్యార్థులకు ఉచిత విద్య, ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. నాణ్యమైన మద్యం అందిస్తున్నామని చెబుతున్న నాయకులు నాణ్యమైన విద్య, ఉపాధి కల్పిస్తామని భరోసా ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పంపాపతి, మల్లేష్, గోపాల్, రామాంజినేయులు, ఎస్‌కే గిరి, చంద్ర, పరమేష్, నారాయణస్వామి, హనుమంతు, శ్రీనివాసులు, మైన, గోవర్ధన్, లక్ష్మీనారాయణ, ఉమేష్ పాల్గొన్నారు.

అర్జీలు గడువులోపు పరిష్కరించండి: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులకు సంబంధించి మ్యుటేషన్ అర్జీలు నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ సిరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి హౌసింగ్, రెవెన్యూ సేవలు, ఐవీఆర్ఎస్, దేవాదాయ - వక్ఫ్ ఆస్తులు, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్‌డీటీలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి ఉదయం 10 గంటలలోపు ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యుటేషన్‌కు సంబంధించి 22ఏ నియమ నిబం ధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నోటీసులు రైతులకు ఇవ్వకపోవడం, డబ్బు అడిగారనే విషయంపై వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లపై వచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి వాస్తవమైతే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ-పీటీఎస్ పోర్టల్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జేసీ నూరుల్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

స్థూల విలువపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో స్థూల విలువ, రైతులకు నికరా దాయం పెరిగేలా వ్యవసాయశాఖ కసరత్తు చేపట్టింది. ఈ నెల 3న నల్లజర్లలో 'రైతన్నా మీకోసం' వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు ప్రకటించిన పంచ సూత్రాల అమలుకు అధికారులు కార్యాచరణ చేపట్టారు. గేట్స్ ఫౌండేషన్ తోడ్పాటుతో ఆతెన ఇన్ఫోనోమిక్స్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సాంకేతిక సహకారంతో స్థూల విలువ, నికరా దాయం అనే అంశంపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. దీనిపై శుక్ర వారం మంగళగిరిలోని వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ మనజీర్ జిలానీ ఇన్ఫోనోమిక్స్ ప్రాజెక్ట్ సిబ్బందితో సమావేశమయ్యారు. పంట ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, పంటకు విలువ జోడించడం, రైతుకు నికరా దాయం లభించేలా చర్యలు తీసుకోవడం, స్థూల విలువ లెక్కించడంపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు డైరెక్టర్ తెలిపారు.

15 నుంచి ఆక్వా అథారిటీ సవరణ చట్టం అమలు

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (సవరణ) చట్టం-2025 (యాక్ట్30 ఆఫ్ 2025)లోని అన్ని నిబంధనలు ఈ నెల15 నుంచి అమల్లోకి వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ నోటిఫికేషన్ జారీ చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (అప్సడా) చట్టం-2020లో కూటమి ప్రభుత్వం కొన్ని సవరణలు చేసింది. ఆక్వా రైతుల రిజిస్ట్రేషన్, లైసెన్సుల జారీ, ఆక్వా సాగు పద్ధతులు, ఆక్వా యూనిట్లకు ఆడిట్ నిబంధనల్లో మార్పులు, మత్స్య శాస్త్రాన్ని పశువైద్య విశ్వవిద్యాలయ నియంత్రణ నుంచి మత్స్యవర్సిటీ నియంత్రణలోకి తెచ్చేలా అంశాల్లో సవరణలు చేసినట్టు సమాచారం.

యాదవులకు జగన్ క్షమాపణ చెప్పాలి

- డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్
- విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మ దహనం



ధర్నా చేస్తున్న నాయకులు

కర్నూలు అర్బన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఐపీఎస్ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్ యాదవులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని టీడీపీ కార్యాలయం ఎదుట ఉన్న విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీన అధికారి అయిన గోపినాథ్ జెట్టిని పట్టుకొని వాడు.. వీడు అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిం చారు. జగన్ వ్యాఖ్యలపై టీడీపీ బీసీ కురవ, యాదవ సామాజికవర్గాల నాయకులు మం డిపడ్డారు. ఆయన క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు ప్రభాకర్, వెంకట సుజాత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. శుక్రవారం నరసింహారెడ్డి నగర్ 46వ వార్డులో చేపట్టిన ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో మన విద్యార్థుల కంటే తక్కువ ర్యాంక్ వచ్చిన వాళ్లకి డాక్టర్ సీట్లు వస్తున్నాయని, వాళ్ల కంటే మంచిర్యాంక్ మన రాష్ట్ర విద్యార్థులకు వచ్చినా డాక్టర్ సీటు రాకపోవడం కూటమి ప్రభుత్వమే కారణం అన్నారు. వైద్యవిద్యార్థుల కోసమే వైసీపీ కోటి సంతకాలు సేకరిస్తూ ప్రజలని చైతన్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వాసు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పరశురామ్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాశపోగు యేసు పాల్గొన్నారు

రాష్ట్రపతిని కలిసిన ఎంపీ బైరెడ్డి శబరి



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్మును నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఎంపీ బైరెడ్డి శబరి ఆమె భర్త డాక్టర్ శివచరణ్‌తో పాటు మర్యాదపూర్వంగా కలిశారు. ఎంపీ మాట్లాడుతూ దేశసేవలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న భారత రాష్ట్రపతి సాదాసీదాగా, వ్యక్తిత్వం, వినయంతో కూడిన ఆమె ఆప్యాయత పలకరింపు ఎంతో ప్రేరణ ఇచ్చాయని అన్నారు.

పాడి రైతులకు గోకులం షెడ్లు

- కేవలం పది శాతం చెల్లిస్తే 90 శాతం సబ్సిడీ
- కొనసాగుతున్న రెండో విడత పనులు



కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు సురక్షిత వసతి కల్పించేందుకు గోకులం షెడ్ల పథకాన్ని అమలు చేస్తోంది. మూగ జీవాలు ఎండకు ఎండకుండా, వానకు తడవకుండా ఉండేందుకు పెంపకందార్లకు వారం కింద గోకులం షెడ్ల పథకాన్ని ప్రారంభించింది. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన పథకమే ఇది. ఇందులో భాగంగా జిల్లాలో 1400 గోకులం షెడ్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (ఉపాధి హామీ పథకం) ద్వారా 1400 గోకులం షెడ్లను కేటాయించింది. నంద్యాల జిల్లాలో 585 గోకులం షెడ్లను కేటాయించింది. వీటి కోసం పెంపకందార్లు కేవలం 10 శాతం ఖర్చు భరిస్తే చాలు..

పశువుల పెంపకం కోసం ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణ పథకాన్ని చేపట్టింది. దీనికయ్యే ఖర్చులో పాడి రైతులు పది శాతం భరిస్తే చాలు.. మిగిలిన 90 శాతం మొత్తాన్ని నీటి యాజమాన్య సంస్థ భరిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కర్నూలు జిల్లా పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి హేమంత్ కుమార్ తెలిపారు. మొదటి విడతలో కర్నూలు జిల్లాలో 1400 గోకులం షెడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని లక్ష్యం కాగా 1686 గోకులం షెడ్లకు రూ.26.97 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం అందులో 228 పనులు పూర్తయ్యాయి. రెండో విడతగా మరో 368 షెడ్ల నిర్మాణ పనులు వివిధ స్థాయిల్లో ఉన్నాయి. అదే విధంగా నంద్యాల జిల్లాలో 578 గోకులం షెడ్లు మంజూరు కాగా, అందులో 141 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 281 పనులు పురోగతిలో ఉన్నట్లు నంద్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గోవిందు నాయక్ తెలిపారు.

పాడి రైతులంతా వినియోగించుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం పశు సంవర్ధక శాఖ ద్వారా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయి. రైతులకు సరైన అవగాహన లేక వాటిని వినియోగించుకోలేకపోతున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయంతో పాటు వివిధ ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచేందు కోసం పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా పాడి పశువులకు నిలువ నీడ దొరుకుతుంది. రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- హేమంత్ కుమార్, జేడీ, పశుసంవర్ధక శాఖ

గోకులం షెడ్ల పథకం వివరాలు

పశువుల రకం	యూనిట్లు సైజు	యూనిట్ వ్యయం	ప్రభుత్వ సబ్సిడీ	రైతు వాటా
పాడి పశువులు	రెండు	1.15 లక్షలు	90 శాతం	10 శాతం
పాడి పశువులు	నాలుగు	1.85 లక్షలు	90 శాతం	10 శాతం
పాడి పశువులు	ఆరు	2.30 లక్షలు	90 శాతం	10 శాతం
గొర్రెలు-మేకలు	20/50	1.30 / 2.30 లక్షలు	70 శాతం	30 శాతం
కోళ్లు	100/200	87వేలు	70 శాతం	30 శాతం

నేల తల్లిని కాపాడుకుందాం

జేడీ వరలక్ష్మి



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జేడీ

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నేల తల్లిని కాపాడుకుందాం వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా ఇఫ్కో సంస్థ వారు శుక్రవారం నిర్వహించిన నానో ఎరువుల అవగాహన సదస్సుకు కర్నూలు జేడీఏ వరలక్ష్మి, సహాయ సంచాలకులు శాలురెడ్డి, ఇఫ్కో ఎస్ఎంఎం బీఎల్ రాజు, కల్లూరు ఏవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ భూమిని కాపా డుకోవడం మనందరి బాధ్యత అని, దానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. నానో ఎరువుల వాడకం పెంచుకోవడం ద్వారా భూమిని కాపాడుకోవడమే కాకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా కాలుష్యం బారి నుంచి రక్షించుకోవచ్చన్నారు. ఇఫ్కో ఎస్ఎంఎం రాజు మాట్లాడుతూ నానో ఎరువుల వాడకం, వాటి విధానం, పనితీరు, ఇఫ్కో సంస్థ రైతులకు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, సంకటహరణ బీమా యోజన గురించి వివరించారు. కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు జిల్లా డీలర్లు, సొసైటీ సిబ్బంది, ఇఫ్కో జిల్లా మేనేజర్లు మహేష్, మధు పాల్గొన్నారు.

రేపు ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికి జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్) ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం వెబ్‌సైట్‌లోని పాఠశాలల లాగిన్‌లో అందుబాటులో ఉంచామన్నారు. వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్ డౌన్‌లోడు చేసుకునే విధానం డీఈవో కార్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. హెచ్‌ంలు పాఠశాలల యూడైజ్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ అయి విద్యార్థుల హాల్ టికెట్లను డౌన్‌లోడు చేసుకుని విద్యార్థులకు పంపించాలని డీఈవో తెలిపారు.

విత్తన దుకాణాల్లో విస్తృత తనిఖీలు

- రూ.22లక్షల విలువ చేసే విత్తనాలు సీజ్

ఎమ్మిగనూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో వ్యవసాయాధికారులు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా విత్తనాలను నిలువ ఉంచి విక్రయిస్తున్న రెండు దుకాణాల్లో రూ.22లక్షలు విలువ చేసే విత్తనాలను సీజ్ చేసినట్లు ఏడీఏ మహ్మద్ ఖాద్రీ, ఏవో శివశంకర్ తెలిపారు. పట్టణం లోని గంజల్ల రోడ్డులో ఉన్న క్రాంతి ఆగ్రో ట్రేడర్స్ ట్యాంకు బండ్ రోడ్డులో ఉన్న శివకిరణ్ ట్రేడర్స్ దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ అనుమతి లేకుండా అనధికారికంగా పెన్నా సీడ్, కోర్ సీడ్(మొక్కజొన్న) వరి(టీ స్టెయిన్స్) విత్తనాలను దుకాణాల్లోను, గోదాముల్లో నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. దీంతో ఆయా దుకాణాలపై 6ఏ కేసు నమోదు చేసి, చర్యలు నిమిత్తం జేసీకి, కోర్టుకు సమర్పించామన్నారు. ఈ తనిఖీల్లో ఏఈవోలు నరసింహులు పాల్గొన్నారు.



గంజల్ల రోడ్డు గోదాములో తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

యువకుడి ఆత్మహత్య

ఓర్వకల్లు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రేమ వివాహాన్ని తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని గుమితంతండా గ్రామ సమీపంలో చోటుచేసుకున్నట్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు. వివరాలు.. తెలంగాణ జిల్లా జోగు లాంబ గద్వాల జిల్లా ఎరవలి మండలం వేముల గ్రామానికి చెందిన జయకుమార్(25) అదే గ్రామానికి చెందిన స్వర్ణ అనే అమ్మాయిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఓర్వకల్లు మండలంలోని సోలార్ ప్రాజెక్టులో కూలీ పని చేస్తున్నాడు. శకునాల గ్రామంలో నివాసం ఉంటున్నాడు. జయకుమార్ తల్లిదండ్రులు వీరి ప్రేమ వివాహాన్ని అంగీకరించలేదు. జీవితంపై విరక్తి చెందిన అతడు శుక్రవారం గుమితతండా గ్రామ సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వివాహిత మృతి

కోసిగి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వివాహిత మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని దుద్ది గ్రామంలో చోటుచేసు కున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన చింతమాను నాగమ్మ అలియాస్ బుజ్జమ్మ(19)ను చింతమాను నరసింహులుకు ఇచ్చి పెళ్లి చేశారు. అతడు గ్రామంలో ఆరెకరాల భూమిని కౌలు తీసుకొని సాగు చేస్తున్నాడు. శుక్రవారం భార్యాభర్తలు పొలంలో పంటలకు మందు పిచికారి చేసేందుకు వెళ్లారు. ఆ సమయంలో బుజ్జమ్మ నీరు తెచ్చేందుకు బావి దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయింది. ఎంతకీ ఆమె రాకపోవడంతో భర్త నరసింహులు బావి వద్దకు వెళ్లి గాలించాడు. ఆచూకీ తెలియకపోవడంతో చుట్టుపక్కల వారితో కలిసి మరోసారి బావిలో గాలించి బుజ్జమ్మ మృతదేహాన్ని వెలికి తీశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్ఐ రమేష్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి మాలదాసరి తిక్కమ్మ తమ కూతురి హత్య చేశారనీ అనుమానం వ్యక్తం చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



బుజ్జమ్మ (ఫైల్)

తల్లికి అన్నమిచ్చి వస్తూ అనంత లోకాలకు..

- బైక్‌ను ఢీకొన్న లారీ • వ్యక్తి దుర్మరణం

ఆదోని రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తల్లికి అన్నం ఇచ్చేందుకు వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కొడుకు అనంతలోకాలకు చేరాడు. ఈ ఘటన ఆస్పరి-ఆదోని బైపాస్‌లోని మిల్టన్ స్కూలు వద్ద చోటుచేసుకున్నట్లు తాలుకా ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. వివరాలు.. ఆస్పరి మండలం తురువగల్లు గ్రామానికి చెందిన బజారమ్మ అనారోగ్యం చెందడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. శుక్రవారం తన తల్లికి భోజనం అందించేందుకు క్యారియర్‌ను తీసుకొని కొడుకు వెంకటేశ్(25) ఆస్పత్రికి బైక్‌పై వెళ్లాడు. సాయంత్రం తిరిగి గ్రామానికి బయలుదేరగా ఆస్పరి - ఆదోని బైపాస్‌లోని మిల్టన్ స్కూలు వద్ద కలకత్తా నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. అతడు అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య పవిత్ర, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా ఎస్ఐ తెలిపారు.



వెంకటేష్ (ఫైల్)

కర్నూలు-బళ్లారి రోడ్డును హైవే చేయాలి

- ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌ను కలిసిన ఎంపీ బస్తిపాటి

కర్నూలు అర్బన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు-బళ్లారి రోడ్డును హైవే చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) చైర్మన్ సంతోషకుమార్ యాదవ్‌ను కలిశారు. ఈమేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్, కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానించే రహదారి వాణిజ్యం, పర్యాటకం, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. హైవే ఏర్పాటుపై చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.



ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌తో మాట్లాడుతున్న ఎంపీ

మైనర్.. జాగ్రత్త



మైనర్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న సీఐ

నంద్యాల టౌన్ డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఇటీవల పిల్లలు ద్విచక్రవాహనాలను తీసుకొని రోడ్ల మీదికి వస్తున్నారు. తల్లిదండ్రులే తమ పిల్లలకు డ్రైవింగ్ నేర్పుతున్నారు. డ్రైవింగ్ నేర్చుకోవడం మంచిదే. అయితే వారు నేరుగా రోడ్డు మీదికి వచ్చి ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారు. రోడ్డు నిబంధనలు తెలికపోవడం వల్ల, డ్రైవింగ్ సరిగా రాకపోవడం వల్ల ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తున్నారు. ఇటీవల పోలీసుల తనిఖీల్లో ఎక్కువగా మైనర్లే పట్టుపడుతున్నారు.


జిల్లాలో కళాశాలలు, పాఠశాలలకు ఎక్కువ మంది విద్యార్థులు ద్విచక్రవాహనాలపై వస్తున్నారు. 18 ఏళ్లలోపు వారు బండి నడపడం నిబంధనలకు విరుద్ధం. తల్లిదండ్రులు తమ పిల్లలు వాహనాలు నడుపుతున్నారని సంబరపడిపోతున్నారుగాని ప్రమాదాల గురించి పట్టించుకోవడం లేదు. పోలీసుల తనిఖీల్లో డ్రైవింగ్ చేస్తూ చాలా మంది మైనర్లు పట్టుబడుతున్నారు. నంద్యాల జిల్లాలో స్టేషన్ల పరిధిలో పోలీసులు ఇప్పటికే సుమారుగా 1000కి పైగా కేసులు నమోదు చేశారు. వాహనాలను సీజ్ చేశారు. మైనర్ల తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఇటువంటి ఘటనల్లో కేసులు నమోదైతే పిల్లల భవిష్యత్తుకు ఇబ్బంది అవుతుందని పోలీసులు సూచిస్తున్నారు.

- పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే నేరం
- పెరుగుతున్న ప్రమాద ఘటనలు
- ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 1000కి పైగా మైనర్ డ్రైవింగ్ కేసులు
- ఒక్కొక్కరికి రూ.5వేలు జరిమానా
- కఠిన చర్యలు తీసుకుంటాం: సీఐ మల్లికార్జున గుప్తా

ఎస్పీ ఆధ్వర్యంలో..

నంద్యాలలో ప్రత్యేకంగా ఎస్పీ సునీల్ షెరాన్ ఆధ్వర్యంలో సీఐ మల్లికార్జున గుప్తా ప్రతి ఆదివారం మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మైనర్లు పట్టుబడితే.. వారి తల్లిదండ్రులను పిలిపించి రూ.5,300 జరిమానా విధించి పంపిస్తున్నారు. తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చి ఇది మళ్లీ పునరావృతం అయితే బైక్‌ను సీజ్ చేస్తున్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే నేరం..



- నిబంధనలు ఉల్లంఘించి మైనర్లు డ్రైవింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తారు.
- కొందరు మైనర్లు వాహనాలతో విన్యాసాలు చేయడంతో పాటు నంబరు ప్లేటు, సైలెన్సర్లు తొలగిస్తున్నారు. ఇది నేరం. వారిపై చర్యలు తీసుకుంటున్నారు.
- మైనర్లు బండి నడుపుతూ పట్టబడితే నంద్యాలలో రూ.5,250 జరిమానా విధిస్తున్నారు.
- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడికి మూడు ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు. 25 ఏళ్ల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుంది.

మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్



పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి ఇప్పటికే చాలా వరకు కట్టడి చేశాం. తల్లిదండ్రులు కూడా మారాలి. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

\- మల్లికార్జున గుప్తా, ట్రాఫిక్ సీఐ, నంద్యాల

నంద్యాలలలో కొన్ని సంఘటనలు....

- గత మూడు నెలల కిందట తెలుగు పేటకు చెందిన ఇద్దరు మైనర్లు పాఠశాలకు వెళ్లి వచ్చి సాయంత్రం తండ్రి బైక్ తీసుకుని పెద్దకొట్టాలలో తమ స్నేహితులు ఉన్నారని వెళుతూ.. సుగాలి మెట్ట వద్ద ప్రమాదానికి గురయ్యారు. ఒకరు ప్రాణాలు కోల్పోయ్యారు. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో ఎదురు వాహనంలో వస్తున్న మహిళా కూడా చనిపోయింది.
- ఎనిమిది నెలల కిందట సాయిబాబా నగర్ నుంచి అయ్యలూరు వెళ్తుండగా ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తి అదుపు తప్పి కింద పడిపోయారు. మైనర్లు వాహనం నడపడం వల్లనే ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో వారికి తీవ్ర గాయ్యాలయ్యాయి.
- రైతు నగరం వద్ద మూడు నెలల కింద మైనర్లు వాహనం నడుపుతూ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

హంద్రీని పరిరక్షించాలి



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న జిల్లా మేధావుల ఫోరం ప్రతినిధులు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగర శివారులోని లక్ష్మీపురం గ్రామం నుంచి జోహరాపురం వరకు సుమారు 10 కి.మీ. మేర హంద్రీనది 60 నుంచి 70 శాతం ఆక్రమణలకు గురైందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు హంద్రీనది పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు కోరారు. శుక్రవారం హంద్రీనది దినోత్సవం సందర్భంగా, జిల్లా మేధావుల కన్సార్టియం సంస్థ ఆధ్వర్యంలో, నగరంలోని మద్దూరునగర్‌లోగల పింగళి సూరన తెలుగుతోట సమావేశ హాలులో 'హంద్రీనది పరిరక్షణ-సమస్యలు, సవాళ్లు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గాడిచర్ల ఫౌండేషన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేసీ కల్కూర, మానవశక్తి పరిశోధన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత ఆచార్యుడు మన్సూర్ రెహమాన్‌ల నేతృత్వంలో కొనసాగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టు (సంజీవయ్య సాగర్) నిర్మాణం 1987లో పూర్తయిన తర్వాత ఈ ఆక్రమణల ప్రక్రియ జోరందుకుందని ఆరోపించారు. నది సరిహద్దులు మాయమవుతున్నాయని, వ్యర్థాలతో నది భూములను పూడ్చివేయడం బహిరంగంగా జరుగుతోందని విమర్శించారు. హంద్రీనది పరిసర సుమారు 50 గ్రామాల్లో అక్రమ మైనింగ్ ఒక సాధారణ విషయంగా మారిందని, ఇసుక అక్రమ తవ్వకాలతో నదిని అస్థిపంజరంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వివిధ సంస్థల ప్రతినిధులు జేఎస్ఆర్‌కే శర్మ, డాక్టర్ అక్తర్ బాను, శశిధర్, బి. ఇమ్మానియేల్, శ్రీహర్ష తదితరులు పాల్గొని ప్రసంగించారు.

హోంగార్డుల సంక్షేమమే లక్ష్యం: ఎస్పీ



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కర్నూలు క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : హోంగార్డుల సంక్షేమమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శుక్రవారం 63వ హోంగార్డు రైజింగ్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. అనంతరం హోంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ హోంగార్డులకు, కుటుంబాలకు అమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు చేయించామన్నారు. అమీలియో హాస్పిటల్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్యభద్రత స్కీం కింద వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డా. స్రవంతి, అమీలియో హాస్పిటల్ వైద్యులు, హోంగార్డు ఆర్ఐ పోతలరాజు, జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్

అమరావతి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూలును ఓపెన్ స్కూల్ సొసైటీ శుక్రవారం ప్రకటించింది. మార్చి 16 నుంచి 28 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టెన్త్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 2 నుంచి 13 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయని వివరించింది. ఇంటర్ ప్రాక్టికల్స్ ఏప్రిల్ 11 నుంచి 18 వరకు జరుగుతాయని పేర్కొంది.

స్థానిక సంస్థలకు రూ.281 కోట్లు

రాష్ట్రంలోని నాన్ మిలియన్ పట్టణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.281 కోట్లు మంజూరుచేస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 2024-25 సంవత్సరానికి గాను అన్‌టైడ్ బేసిక్ గ్రాంట్, టైడ్ గ్రాంట్ రెండో విడత చెల్లింపుల కోసం త్రైమాసిక నియంత్రణలను సడలిస్తూ 2025-26 సంవత్సర బడ్జెట్ అంచనాల నుంచి ఈ నిధులను విడుదల చేస్తూ ఆదేశాలిచ్చారు.

టోల్ గేట్ వద్ద ఉద్రిక్తత

- రాయల్టీని నగదు రూపంలో చెల్లించాలన్న 'టోల్' నిర్వాహకులు
- ఫోన్‌పే చేస్తామన్న లారీ యజమానులు
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం



టోల్‌గేట్ నిర్వాహకులు, లారీ యజమానులతో మాట్లాడుతున్న సీఐ

పాణ్యం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో చెల్లించాల్సిన సొమ్మును నగదు రూపంలో చెల్లించాలని టోల్‌గేట్ నిర్వాహకుల హుకుం జారీ చేయ డంతో తమ్మరాజుపల్లె మైనింగ్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. తమ్మరాజుపల్లె మైనింగ్ ద్వారా ప్రతిరోజూ లారీల ద్వారా కంకరను ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. ఇటీవల మైనింగ్ శాఖ రాయల్టీని వాహనాలు ఎగవేస్తున్నాయన్న కారణంగా టోల్‌గేట్‌లు ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా ఫోన్‌పే ద్వారా రాయల్టీ చెల్లించి వాహనాలు లోడును తీసుకువెళ్తున్నాయి.

శుక్రవారం టోల్‌గేట్ నిర్వాహకులు నగదు ద్వారానే రాయల్టీ చెల్లిం చాలని చెప్పడంతో వాహనాలు నిలిచిపోయాయి. వాహనదారులకు, టోల్‌గేట్ నిర్వాహకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాయల్టీని ఎలాగైనా చెల్లించవచ్చని ప్రభుత్వ నిబంధనలను టోల్‌గేట్ నిర్వాహకులు పక్కన పెట్టారు. ప్రతి రోజూ దాదాపు 200 నుంచి 250 ట్రిప్పులు రవాణా జరుగుతుంది. కంకరకు టన్నుకు రూ.175లు, గ్రావెల్‌కు టన్నుకు రూ.90 చెల్లిస్తున్నట్లు టిప్పర్ యజమానులు తెలిపారు. విషయం తెలిసిన పాణ్యం సీఐ, ఎస్ఐలు కిరణ్‌కుమార్ రెడ్డి, నరేంద్రకుమార్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. నగదు 50 శాతం, ఫోన్‌పే 50 శాతం చెల్లించాలని వారు నిర్ణయించారు. సమస్య సద్దుమణిగింది. మైనింగ్ అధికారులను వివరణ కోరడానికి 'ఆంధ్రజ్యోతి' ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

ఫీజులు కట్టినా పరీక్షలు రాయించలేదు

- ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీ ఎదుట విద్యార్థుల నిరసన



విద్యార్థి సంఘం నాయకులతో వాదనకు దిగిన ప్రిన్సిపాల్

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తాము ఫీజులు కట్టినా హాల్ టికెట్లు ఇవ్వకుండా పరీక్షలు రాయించలేదంటూ నర్సింగ్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కర్నూలులోని ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీ ఎదుట విద్యార్థులు నిరసనకు దిగారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగ్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు, బీసీ సంఘం నాయకులు సాయికుమార్, గిరీష్ నిరసనకు మద్దతు తెలిపారు. విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని భాస్కర్ నాయుడు ప్రశ్నించారు. కాలేజీ ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. విద్యార్థి సంఘం నాయకులు నర్సింగ్ కాలేజీకి చేరుకుని యాజమాన్యంతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. మీడియా ప్రతినిధులపై కూడా యాజమాన్యం దురుసుగా ప్రవర్తించారు. వీడియోలు తీయవద్దంటూ బయటకు వెళ్లాలంటూ సిబ్బంది దౌర్జన్యం చేశారు. మీడియాకు మద్దతుగా విద్యార్థి సంఘం నాయకులకు, కాలేజీ సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిగింది. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ జూలైలో జరగాల్సిన పరీక్షలకు ఎగ్జామ్‌కు ఫీజు కట్టించుకున్న కాలేజీ యాజమాన్యం తీరా పరీక్ష సమయానికి హాల్‌టికెట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. పరీక్ష రాయలేకపోవడంతో విద్యార్థులు చదివిని చదువు వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు కట్టించుకుని తీరా పరీక్షలు రాయించకపోవడం ఇదెక్కడి న్యాయమంటూ విద్యార్థులు ప్రశ్నించారు. కాగా ఈ విషయమై కాలేజీ యాజమాన్యాన్ని సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి

- రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యులు



రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యులు



మృతి చెందిన వెంకటలక్ష్మి

గూడూరు (కోడుమూరు రూరల్), డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి చెందిందని గూడూరు మండలం పెంచికల పాడు సమీపంలోని విశ్వభారతి మెడికల్ జనరల్ హాస్పిటల్ వద్ద కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలివీ.. కోడుమూరు మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి(22)కి సి.బెళగల్ మండలంలోని కె.సింగవరం గ్రామానికి చెందిన రాజు అనే యువకుడితో ఏడాది క్రితం వివాహమయింది. ఇటీవల మొదటి కాన్పు కోసం పుట్టింటికి తీసుకువచ్చారు. ఈక్రమంలో తల్లిదండ్రులు గురువారం కాన్పుకోసం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు సిజేరియన్ చేసి వెంకటలక్ష్మీకి ప్రసవం చేశారు. అయితే రాత్రి పరిస్థితి విషమించి కోమాలోకి వెళ్లింది. చికిత్స చేసినా ఫలితం లేక మృతి చెందింది. దీంతో శుక్రవారం ఉదయం పుట్టింటి, మెట్టినింటి తరపు బంధువులు, కుటుంబసభ్యులు వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే వెంకటలక్ష్మీ మృతి చెందిందని ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యులు స్పందించకపోవడంతో కర్నూలు-బళ్లారి రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. పోలీసు అధికారులు చేరుకుని వారిని శాంతింపజేసి. అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని తరలించారు.

విజయవాడకు ఇంటర్ సిటీ రైలు నడపాలి

- కేంద్ర మంత్రికి సీపీఎం వినతి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కర్నూలు నుంచి విజయవాడకు ఇంటర్ సిటీ రైలు నడపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రైల్వే బోర్డు చైర్మన్ సతీష్‌కుమార్‌ను రైల్వే భవన్‌లో సీపీఎం ఎంపీ సచ్చిదానందరం, కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్‌లు కలిసి వినతి పత్రం అందజేశారన్నారు. రద్దు చేసిన మచిలీపట్నం రైలును పునరుద్ధరించాలన్నారు. కాచిగూడ నుంచి గుంటూరు వరకు వెళ్లే రైలును విజయవాడ వరకు పొడిగించి సమయాన్ని మార్చాలని, కర్నూలు నుంచి ముంబాయి, సూరత్, కాకినాడ, విశాఖపట్టణం నగరాలకు నేరుగా రైళ్లను నడపాలని కోరారన్నారు. సీపీఎం బృందం కోరిన విధంగా పరిశీలించాలని చైర్మన్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

విద్యార్థుల బంగారు భవితకు బాట

ఆక్రమణలను తొలగించండి: ఆర్డీవో



నారాయణాపురం కొత్త చెరువును పరిశీలిస్తున్న ఆర్డీవో నాగజ్యోతి

బండిఆత్మకూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): వాగులు, వంకలు, కాలువలు, చెరువుల్లో ఆక్రమణలను గుర్తించి తొలగించాలని ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి ఆదేశించారు. శుక్రవారం కొచ్చెర్వు, తుమ్మల చెరువు, కుమ్మరి వాగు, మంగలేరు కాలువలను తహసీల్దారు పద్మావతమ్మ, మైనర్ ఇరిగేషన్ ఏఈ అర్జున్ సింగ్‌తో కలిసి ఆర్డీవో పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. చెరువుల్లో ఆక్రమణలను సర్వే ద్వారా గుర్తించి తొలగించాలని, హద్దులు నిర్ణయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వీఆర్వో ఈశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి: ఎమ్మెల్యే

గడివేముల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గౌరుచరిత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. సచివాలయాల వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవగుప్త, తహసీల్దార్ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



గ్రామంలో అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

పాణ్యం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని శాంతిరాం ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం నెరవాడలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువకులు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిస కారాదన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమస్య వింటున్న మంత్రి ఫరూక్

నంద్యాల రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఆశించిన రీతిలో సమస్యలు పరిష్కరించడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ముఖ్య ఉద్దేశమని న్యాయ, మైనారిటీ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరిగినా సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

నేలను కలుషితం చేయకూడదు



అవగాహన కల్పిస్తున్న ఏవో పవన్‌కుమార్

బండిఆత్మకూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రైతులు నేలను కలుషితం చేయరాదని ఏవో పవన్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులతో సమావేశం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ రసాయనిక, క్రిమి సంహారక మందులు అధిక మోతాదులో రాడటం వల్ల కలుషితం అవుతుందన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం చేపట్టాలని అన్నారు. భూసారం దెబ్బతినకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జలవవనరుల ఏడీ సరళమ్మ, ఏవో చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

భ్రామరికి ఊయల సేవ



అమ్మవారికి ఊయలసేవలో ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు శుక్రవారం ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపించారు. ఉదయం గ్రామదేవత అంకాలమ్మవారికి అభిషేకాలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు. సాయంత్రం లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహా గణపతిపూజకు సంకల్పాన్ని పఠించారు. ప్రాకారమండపంలో అమ్మవారికి ప్రీతికరమైన చామంతి, నందివర్ధనం, గులాబి, గన్నేరు వంటి వివిధ రకాల పూలతో అలంకరించిన ఊయల సేవ నిర్వహించారు. లలితా సహస్రనామాలు పఠించి భక్తులకు దర్శనాలు కల్పించారు. కళారాధనలో భాగంగా ఒంగోలుకు చెందిన లలితా గాయత్రి సంగీత నిలయం వారి వీణకచేరి భక్తులను అలరించింది.

అన్నదాన పథకానికి విరాళాలు

శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన ప్రసాద వితరణ పథకానికి హైదరాబాద్‌కు చెందిన సత్యనారాయణ కుమారి రూ. లక్ష, శశిరేఖ రూ. లక్ష విరాళాన్ని చెక్కురూపంలో ఆలయ పర్యావేక్షకురాలు దేవికకు అందజేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనంతో శేషవస్త్రాలు, జ్ఞాపికను అందజేశారు.

- న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- జిల్లా వ్యాప్తంగా పీటీఎం కార్యక్రమాలు



చాపిరేవుల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో చర్చిస్తున్న మంత్రి ఫరూక్



గడివేముల: ఆదర్శ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

నంద్యాల రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): పిల్లల బంగారు భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమన్వయంతోనే సాధ్యమని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల మండలం చాపిరేవుల ఉన్నత పాఠశాలలో పీటీఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విద్యార్థులు ఉన్న శిఖరాలు అందుకోవాలంటే ఇంటి వద్ద పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాల కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని పాఠశాలల్లో వసతులు కల్పించాలన్నారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రిని పాఠశాల యాజమాన్యం సన్మానించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉర్దూ డీఐ అస్మద్దీన్, ఎంపీడీవో సుగణ శ్రీ, టీడీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, చాబోలు ఇలియాజ్. భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానంతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

గడివేముల: విద్యార్థులు విజ్ఞానంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గౌరుచరిత హాజరై మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల అభ్యున్నతికి అనేక పథకాలను రూపొందిస్తున్నారని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవగుప్త, ఎంఈవో సుబ్బరామిరెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, విద్యాకమిటీ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, నాయకులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

మహానంది: విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం ఎం.తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఎంఈఓ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్ట్ అధ్యక్షుడు బన్నూరి రామలింగారెడ్డి, ఎంపీపీ యశస్విని, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, మండల క్లస్టర్ ఇన్‌చార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా.. ప్రభుత్వ పాఠశాలలు

పాములపాడు : టీడీపీ ప్రభుత్వం కార్పొరేట్‌కు దీటుగా.. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీట్‌లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులను మంచి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేదుకు ప్రయత్నించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.

మంచి పరిణామాలు

నంద్యాల టౌన్: తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాలల మధ్య మంచి సంబంధాలు బలపరచమే లక్ష్యంగా మెగా పీటీఎం కార్యక్రమం అని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అన్నారు. శుక్రవారం నందమూరి నగర్‌లోని కస్తూర్బా పాఠశాలలో తల్లిదండ్రులు మెగా పీటీఎం కార్యక్రమం నిర్వహించారు. క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

నంద్యాలలోని పీఎస్‌సీ, కేవీఎస్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, నాయకులు, అధ్యాపకులు బాలచంద్రుడు, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ సంబరంగా నిర్వహించారు. మండలంలోని 11 ఉన్నత పాఠశాలలు, 47 ప్రాథమిక పాఠశాలల్లో సమావేశాలను నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలకు తహసీల్దార్ రత్నరాధిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎంపీడీవో నాగేంద్రుడు, జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాలకు మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, కరివేన జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏడీఏ హేమలత, తోటగేరి ఎంపీపీ పాఠశాలకు డిప్యూటీ తహసీల్దార్ ఆంజనేయులు, కొట్టాలచెరువు ఎంపీపీ పాఠశాలలో ఎంఈవో-1 మార్గరేట్ రాణి, రహమత్‌నగర్ ఎంపీపీ పాఠశాలలో ఎంఈవో-2 అయూబ్ అహ్మద్, ఆయా గ్రామాల పాఠశాలల్లో అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాలల్లో విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు.

నందికొట్కూరు: విద్యార్థి దశ నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని తల్లిదండ్రులు, గురువులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని హాజీనగర్‌లోని ఉర్దూ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. టీడీపీ నాయకులు అబ్దుల్ సుకూర్, సాహెబ్ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: మండలంలోని వివిధ గ్రామాల్లో పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రుల సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో గోపికృష్ణ, తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు.

మిడుతూరు: తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో దశరథరామయ్య, తహసీల్దారు శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్లు, అధికారులు, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పగిడ్యాల: ప్రభుత్వం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నట్లు ఎంఈవో సుబాన్ అన్నారు. శుక్రవారం మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు. పడమర ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థిని జయంతి మైక్‌ను విరాళంగా అందజేసినట్లు హెచ్ఎం సువర్ణ తెలిపారు.

బండిఆత్మకూరు: విద్యార్థులు నేటి పోటి ప్రపంచానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి, ప్రిన్సిపాల్ రఫీ, తహసీల్దారు పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి సూచించారు. శుక్రవారం మెగా పేరెంట్స్ డేను పలు పాఠశాలల్లో నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పాణ్యం : తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని రాష్ట్ర విద్యా శాఖ పరిశీలకులు నవీన్ అన్నారు. శుక్రవారం తమ్మరాజుపల్లె జడ్పీ హైస్కూల్‌లో జరిగిని పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు నరేంద్రనాథ్ రెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, సీపీవో స్వప్న, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్‌నాయుడు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, హెచ్ఎం మద్దయ్య, గ్రామపెద్దలు శేషు, గ్రామప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: మండలంలోని అల్లూరు గ్రామంలోని జడ్‌పీహెచ్ఎస్ పాఠశాల, ఎంపీపీ ప్రత్యేక పాఠశాలలో పేటీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ మౌలాలి, మాండ్ర పురుషోత్తమరెడ్డి, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మహానంది: తిమ్మాపురంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



పాములపాడు: జ్యోతి వెలిగించి పేరెంట్స్ మీటింగ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య





ఆత్మకూరు, నంద్యాలలో ఏర్పాటు చేసిన విద్యారులు ఏర్పాటు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న తహసీల్దారు రత్నరాధిక, కమిషనర్ బండి శేషన్న



సమావేశంలో పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్



నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో..



మిడితూరు: కేజీబీవీలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థినులు

ఎన్టీఆర్ చిత్రపటాన్ని మూలన పడేశారు



తిమ్మాపురం మోడల్ స్కూల్ స్టోర్‌రూంలో ఉంచిన ఎన్టీఆర్ చిత్రపటం

మహానంది, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలుగు జాతి గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిన మహానుభావుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు చిత్రపటం పాఠశాలలోని స్టోర్‌రూమ్‌లో మూలకు పడేశారు. దీని చూసిన తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం మండలం ఎం.తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి హాజరయ్యారు. అయితే పాఠశాలలోని ఒక గదిలో మూలకు ఎన్టీఆర్ చిత్రపటం పడి ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు, తెలుగు తమ్ముళ్లు చూసి మనోవేదనకు గురయ్యారు. ఇదేనా అన్నగారికి ఇచ్చే గౌరవం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎస్‌జీఎఫ్ కార్యదర్శికి సన్మానం



ఎస్‌జీఎఫ్ కార్యదర్శిని సన్మానిస్తున్న బేస్‌బాల్ సంఘం ప్రతినిధులు

నంద్యాల హాస్పిటల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పొన్నాపురం కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నంద్యాల జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి బి.విశ్వనాథ్‌ను జిల్లా బేస్‌బాల్ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. బేస్‌బాల్ సంఘం కార్యదర్శి సుబ్బయ్య, ట్రెజరర్ పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో స్కూల్‌గేమ్స్ జట్ల ఎంపిక, క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కృషి చేశారని కొనియాడారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, అధికారులు

నంద్యాల టౌన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు పనులను శుక్రవారం చైర్‌పర్సన్ మాబున్నీసా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై డ్రోన్‌తో పరిశీలన

పగిడ్యాల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు నుంచి పగిడ్యాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉండటంతో నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం డ్రోన్‌లతో పరిశీలించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా గుంతలు ఏర్పడటంతో తరచూ వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతుడటంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరిశీలించినట్లు సీఐ తెలిపారు. నివేదికలను రికార్డు చేసి ఎస్పీ, ఆర్ అండ్‌బి అధికారులకు పంపనున్నట్లు ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన..

మండల పరిధిలోని లక్ష్మాపురం బాలయోగి బాలికల గురుకుల పాఠశాల, పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సైబర్ నేరాలపై శుక్రవారం ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్ వివరాలను చెప్పకూడదని, అనవసరమైన లింక్‌లపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే మత్తు పదార్థాలకు బానిసలు అయి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

వక్ఫ్ భూములు, ఆస్తులు నమోదు చేసుకోవాలి

నంద్యాల నూనెపల్లె, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నంద్యాల, కర్నూలు జిల్లాల్లో ఉండే వక్ఫ్ భూముల, ఆస్తుల వివరాలను ఈ నెల 6 లోగా నమోదు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద సబిహ పర్వీన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్ర భుత్వం ప్రారంభించిన పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

పాములపాడు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భూసమస్యలను నిర్ధేశిత సమయంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే జయసూర్య ఆదేశించారు. శుక్రవారం పాములపాడులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తేగా త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ సుభద్రమ్మను ఆదేశించారు. కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేయాలి

మండలంలోని నాయకులు భేదాభిప్రాయాలు లేకుండా రానున్న స్థానిక సంస్థల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం పాములపాడులో టీడీపీ నాయకుడు ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు అధ్యక్షతన నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, సొసైటీ చైర్మన్లు అభిమానులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలి

- యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా



సూపర్‌వైజర్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న యూనియన్ నాయకులు

నందికొట్కూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పిల్లల అస్వస్థతకు కారణమంటూ విధుల నుంచి తొలగించిన అంగన్‌వాడీ వెల్పేర్ మంజులను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మదర్‌బీ, శివలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శైలజ, ఖుషిద్‌బీ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డోన్

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



చాగలమర్రిలో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

చాగలమర్రి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. శుక్రవారం చాగలమర్రి బాలుర పాఠశాలలో ప్రజల నుంచి వచ్చిన అర్జిలను స్వీకరించారు. తల్లిదండ్రుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని వివిధ ల్యాబ్‌లను పరిశీలించారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి ఉంచామని అన్నారు. చదువుపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు చూసుకోవాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు శానిటేషన్‌పై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జీవయ్య, శాస్త్రీ, ఛైర్మన్ జల్సాగౌస్, పీడీలు శ్రీనాథ్‌రెడ్డి, ఆశాజ్యోతి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం

చాగలమర్రి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని ఎంపీడీవో తహిర్‌హుసేన్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఇంటి పన్నులను చెల్లించేలా చూడాలని అన్నారు. ఆన్‌లైన్ ద్వారానే ఇంటి పన్నులు చెల్లించవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

హౌసింగ్ దరఖాస్తుల గడువు పొడిగింపు

చాగలమర్రి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పక్కా గృహాల కోసం ఈనెల 14వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు హౌసింగ్ ఏఈ నవీన్ శుక్రవారం తెలిపారు. కొత్తగా గృహాలు నిర్మించుకునే వారు సంబంధిత పత్రాలను సచివాలయ పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ సహాయకులకు అందజేయాలని అన్నారు. పీఎంఏవై ఆవాజ్ ప్లస్ పథకం ద్వార గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్లు ఓబులేసు, పరశురామ్, సుబ్బరామయ్య ఉన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్



ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

కొలిమిగుండ్ల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మనాయినిపేట ఎస్సీ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిని అందంగా అలంకరించి, కేకు కట్‌చేసి సంబరాలు చేపట్టారు. పాస్టర్స్ తిమోతి, కీర్తనమ్మ, విజయ్, ఇమ్మానుయేలు, మత్తయ్‌బాబు, నిరంజన్‌బాబు, ఓబులేషు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

దివ్యాంగులను కించపరిస్తే చర్యలు



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

డోన్ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజోతి): దివ్యాంగులను ఎవరైనా కించపరిస్తే చర్యలు తీసుకుంటామని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం విశ్వక్రాంతి దివ్యాంగుల సమైఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డోన్ పాత ఎస్‌కేపీ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమాజానికి ఆదర్శంగా నిలబడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హనీఫ్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ జయదేవి, సెక్రెడ్ ఏరియా కోఆర్డినేటర్ శివశంకర్, మండల దివ్యాంగుల సమైఖ్య అధ్యక్షులు ఉదయ్ భాస్కర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాలు

సంజామల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఆల్వకొండ క్రాస్ రోడ్డు వద్ద వెలిసిన కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాలు శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయన్నారు. రెండురోజులపాటు జరిగే ఉత్సవాలకు ప్రత్యేక చెక్కభజన, హరికథ కాలక్షేపం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఒంగోలు జాతి ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరై ప్రారంభిస్తారన్నారు.

ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న ప్రజలు

డోన్ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజోతి): మండలంలోని వలసల గ్రామానికి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని వలసల గ్రామ ప్రజలు బి. బాలుడు, హనుమంతరెడ్డి, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, దానమ్మ డిమాండ్ చేశారు. డోన్ ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ చిన్నమల్కాపురం మేజర్ పంచాయతీల్లో ఉన్న వలసల గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. వలసల గ్రామం కొండమీద ప్రాంతంలో ఉండి చిన్నమల్కాపురం గ్రామాని కి 3 కిలోమీటర్ల దూరంలో ఉందని, బస్సు సౌకర్యం కూడా లేదని, పనుల నిమిత్తం చిన్నమల్కాపురం గ్రామ పంచాయతీకి పోవాలన్నా ప్రజలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

గిరిజన సమస్యలపై మాట్లాడాలి

డోన్ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజోతి): పార్లమెంటులో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై నంద్యాల పార్లమెంటు ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడాలని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటరాముడు డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు పరిధిలో ఆత్మకూరు, బనగానపల్లె, అహోబిలం, ఆళ్లగడ్డ, కోయలకుంట్ల, డోన్ తదితర ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న నిజమైన గిరిజనుల సమస్యలపై హక్కులు, సంక్షేమం గురించి పార్లమెంటులో ఎంపీ ప్రస్తావించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో డోన్ గిరిజన సమైఖ్య నాయకులు నాగరాజు, వై.శేఖర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం విద్యుత్ లైన్ పనులు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నందున విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డీఈఈ నాగేంద్ర, ఏఈ నాగేశ్వరరెడ్డి తెలిపారు. నల్లగుట్ట, వైఎస్ నగర్ ప్రాంతాలలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు వెంకటనాయునిపల్లె రోడ్డు, చైతన్య స్కూల్, సాయినందన్, రిజిస్ట్రార్ కార్యాలయం ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. అలాగే ఎల్‌బండ ఫీడర్ కింద ఇచ్చే త్రీఫేస్ కరెంటు తెల్లవారుజామున 5 నుంచి 11 గటల వరకు మిగిలిన కరెంటును సాయంత్రం 5 గంటల తర్వాత ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.



బనగానపల్లెలో పాఠశాల భవన పనులను ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



ఉయ్యాలవాడ: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



ప్యాపిలి: పీటీఎంలో మాట్లాడుతున్న సీఐ వెంకటరామిరెడ్డి



చాగలమర్రి: జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

నాణ్యమైన విద్యను అందించాలి : మంత్రి బీసీ

బనగానపల్లె, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత స్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బనగానపల్లె కొండపేటలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాధికారి జనార్దన్‌రెడ్డి, ఎంఈవో స్వరూప, హెచ్ఎం సతీశ్ ఆధ్వర్యంలో పేరెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొండపేట ప్రాథమిక పాఠశాల భవనాలను మంత్రి బీసీ ప్రారంభించారు. మంత్రి బీసీ మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణం పూర్తి కావడానికి వైసీపీ అనేక అడ్డంకులు కల్పించిందని మంత్రి విమర్శించారు. విద్యాశాఖామంత్రి నారాలోకేశ్ ఆధ్వర్యంలో విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారన్నారు. విద్యార్థులకు దుస్తులు, బూట్లు, బ్యాగులు, ఉచితంగా పుస్తకా లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సన్నబి య్యం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల మౌలిక సదుపాయల కొరకు నారా లోకేశ్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఒత్తిడిలేని నాణ్యమైన విద్య అందించాలని కోరారు. కార్యక్రమంలో కొండపేట టీడీపీ నాయకులు అత్తార్ కలాం, అబ్దుల్ రహమాన్, ఉపసర్పంచ్ బురానుద్దీన్, టంగుటూరు శ్రీనయ్య, కాశీంబాబు, అల్తాప్, మండల స్పెషల్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, డీఈ నాగశ్రీనివాసులు, ఎఈలు సాయికృష్ణ, వెంకటరమణ, టీచర్ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవుకు: కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అవుకు జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మెగా పీటీఎం 3.0 కార్యక్రమానికి మంత్రి బీసీ హాజరయ్యారు. మంత్రి బీసీ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించి నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించే ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఐవి.పక్కీరరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయభాస్కర్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి, వెంకటరమణనాయక్, బాలికల పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ సుమాంజలి, స్పెషలాఫీసర్ విజయలక్ష్మి, తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీవో రామక్రిష్ణవేణి, ఎంఈవోలు శ్రీధర్‌రావు, వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ బాబు, డాక్టర్లు యశ్వంత్, యమున, టీడీపీ నాయకులు అరుణ్‌కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

చాగలమర్రి: విద్యార్థుల విద్యాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ రాజకుమారి అన్నారు. శుక్రవారం చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకు జిల్లా కలెక్టర్ చేరుకోగానే ఛైర్మన్ జల్సాగౌస్, హెచ్ఎం జీవయ్య, శాస్త్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే అవకాశాలను అందిపుచ్చుకోవడం నేర్చుకుంటారో వారు విజయాన్ని సాధిస్తారని అన్నా రు. పాఠశాలలో చదివే పిల్లలు వారి తల్లిదండ్రుల శ్రమను గుర్తించి, వారి ఆశయాలకు తగ్గట్టు చదవాలని, నిరంతర సాధనతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. అనంతరం కలెక్టర్‌ను శాలువ, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జీవయ్య, శాస్త్రీ, కమిటీ ఛైర్మన్ జల్సాగౌస్, ఎంపీపీ వీరభద్రుడు, టీడీపీ నాయకులు సల్లానాగరాజు, అనిఫ్, జెట్టినాగరాజు, కొలిమిషరిఫ్, షమీమ్, అస్రఫ్, నరసింహులు, స్థలదాత వారసుడు మల్లికార్జున పాల్గొన్నారు.

● విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీవో తాహిర్‌హుసేన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మద్దూరు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంలు మహబూబ్‌బాషా, రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మెగా పీటీఎం ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. చాగలమర్రి బాలికోన్నత పాఠశాలలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, కస్తూర్బా పాఠశాలలో ఎంఈవో అనూరాధ, చింతలచెరువు పాఠశాలలో తహసీల్దార్ విజయ్‌కుమార్, గొడిగనూరు పాఠశాలలో ఎం ఈవో న్యామతుల్లా, చిన్నవంగలి పాఠశాలలో హౌసింగ్ ఏఈ నవీన్, ఆయా పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో మెగా పీటీఎం సమావేశాలను నిర్వహించారు.

ఉయ్యాలవాడ: విద్యార్థుల విద్యా భ్యాసంలో తల్లిదండ్రులు కూడా భాగస్వాములు అవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి తెలిపారు. మెగా పేరెన్స్ డే సందర్భంగా శుక్రవారం ఉయ్యాలవాడ, పుచ్చకాయపల్లె గ్రామాల్లో పర్యటించారు.ఉయ్యాలవాడ, మాయలూరు గ్రామ ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతుల అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, సర్పంచ్ ఓబులేసు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంఈవో రఘురామిరెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎం షరీఫ్, విజయ్‌కుమార్, గ్రామ కార్యదర్శి జయరామిరెడ్డి పాల్గొన్నారు.

దొర్నిపాడు: విద్యార్థులు బాగా చదువుకోవడం వలన భవిష్యత్తు బంగారుమయం చేసుకోవచ్చని దొర్నిపాడు సొసైటీ ఛైర్మన్ సిద్ధి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం దొర్నిపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చెన్నకేశ్వరి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, జడ్పీహెచ్ పాఠశాల ఛైర్మన్ నగిరి సుధాకర్, ఎంపీడీవో సావిత్రి, మాజీ సాగునీటి అధ్యక్షుడు జిల్లా సుబ్బన్న పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: మండలంలోని కనకాద్రిపల్లె ఉన్నత పాఠశాలలో పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ కో. కన్వీనర్ వీఆర్ లక్ష్మీరెడ్డి, సర్పంచ్ శివశంకర్, గొర్విమానుపల్లె హైస్కూల్లో నంద్యాల జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పులి ప్రకాష్‌రెడ్డి, పాల్గొన్నారు. కొలిమిగుండ్ల కస్తూర్బా పాఠశాలల్లో తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొనగా, జూనియర్ కళాశాల, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో ఎంపీడీవో దస్తగిరిబాబు, ఎంఈవో అబ్దుల్‌కలాం, సర్పంచ్ శివ, ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం సుంకన్న పాల్గొన్నారు. అధ్యాపకులు బాల ఓబన్న, నాగమల్లేషుడు, అనిత, రాజా దీలీప్ పాల్గొన్నారు.

రుద్రవరం: విద్యార్థుల చదువు దేశానికి వెలుగు అని మండల టీడీపీ నాయకులు ఎల్‌వీ రంగనాయకులు అన్నారు. శుక్రవారం రుద్రవరం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటుపాఠశాలల్లో మెగా పీటీయం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 లక్ష్మి, హెచ్ఎం వెంకటరమణ, టీడీపీ నాయకులు పోలా గురుమూర్తి, చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సంజామల: విద్యార్థుల విద్య ప్రగతిపట్ల ఉపాధ్యాయులే కాదు తల్లిదండ్రులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని ఎంపీడీవో సాల్మన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మెగా పీటీఎం 3.0 కార్యక్రమం మండల వ్యాప్తంగా జూనియర్ కళాశాల, అన్ని పాఠశాలలో నిర్వహించారు. అనంతరం ఎస్.ఎం.సి సభ్యులు, విద్యార్థులు కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ముక్కమళ్లలో ఎంపీపీ పోచా ఉమాదేవి హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్.ఎం నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వెలికితీసి తగిన విధంగా ప్రోత్సహించాలని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మెగా పీటీఎం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బోయలకుంట్ల ఉర్దూ పాఠశాలలో ఆయన శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎం ఈవో-2 నాగార్జునరెడ్డి, మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు బాలచంద్రుడు, ముస్లిం మైనార్టీ నాయకుడు ఫిదా హుసేన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బేతంచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ నాగమణి అన్నారు. శుక్రవారం ఏపీ మోడల్ స్కూల్‌లో తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజిల్ రెహ్మాన్, కోలుములపల్లె గ్రామంలో సీఐ వెంకటేశ్వరరావు, సహకార సొసైటీ సంఘం ఛైర్మన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెగా విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.

ప్యాపిలి: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సీఐ వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంటి దగ్గర తల్లిదండ్రుల పిల్లల చదువులపై శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, నవీన్‌పాటి, టి శ్రీనివాసులు, రామ్మోహన్‌యాదవ్, ఖాజాపీర్, మధు తదితరులు పాల్గొన్నారు.



డోన్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి



బేతంచర్ల: మాట్లాడుతున్న తహసీల్దార్ నాగమణి

బనగానపల్లె: ఉన్నత చదువులతోనే బంగారు భవిష్యత్ లభిస్తుందని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని మంగళవారంపేట బాలుర ఉన్నతపాఠశాలలో హెచ్ఎం బాస్కర్‌రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించిన పేరెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. సైన్సులో ప్రతిభచూపిన విద్యార్థిని బీసీ రాజారెడ్డి అభినందించారు. బనగానపల్లె మండలంలో పేరెంట్ కమిటీ సమావేశాలు శుక్రవారం ఘనగా నిర్వహించారు.

డోన్ టౌన్: తల్లిదండ్రుల సహకారంతోనే తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ఆయన హాజరై ఆయన మాట్లాడారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల మల్లికార్జున, ప్రదానోపాధ్యాయులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

● డోన్ మండలంలోని ఆదర్శ పాఠశాలలో మెగా పేటీఎం కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కేశిరాజు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉడుముపాడు సర్పంచ్ రాదమ్మ, రాష్ట్ర అబ్జర్వర్ డీఎల్‌డీవో నరసింహారెడ్డి, కోఆప్షన్ మెంబర్ రాఘవేంద్ర గౌడు హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ పట్టణం లోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ , టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థుల గురించి ఉపన్యసించారు. అనంతరం విద్యార్థులకు అర్ధ సంవత్సరం పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలలో మార్కులు సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్‌జహాన్, ఎంఈఓ శోభావివేకవతి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



సంజామల: మాట్లాడుతున్న ఎంపీడీవో సాల్మన్



కొలిమిగుండ్ల: మాట్లాడుతున్న ఎంపీడీవో దస్తగిరిబాబు



రుద్రవరం: మాట్లాడుతున్న టీడీపీ మండల కన్వీనరు ఎల్‌వీ రంగనాయకులు



శిరివెళ్ల: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయశ్రీ

14న హిందూ సమ్మేళనం

బేతంచర్ల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : పట్టణంలో శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో 14న జరిగే హిందూ ధార్మిక సమ్మేళన కార్యక్రమాన్ని హిందూ బంధువలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నాయకులు గౌరీ హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ శివార్లలోని గాడు బావి ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో హిందూ ధార్మిక సమ్మేళన కార్యక్రమం గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో గుండా గోపాల్, మారుతి శర్మ, నాగమోహన్, హిందూ బంధువులు పాల్గొన్నారు.

రామదుర్గంలో గ్రంథాలయం ఏర్పాటు



గ్రంథాలయం ప్రారంభిస్తున్న నిర్వాహకులు

డోన్ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): డోన్ మండలం రామదుర్గం గ్రామంలో నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రంథాలయాన్ని ఐపిక్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ యాజమాన్యం అభయ్ గార్గ్, విజయకుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, మాజీ సర్పంచ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ నాగన్న, ఎంపీటీసీ జయరాముడు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, డా.సుంకన్న, రామదుర్గం గ్రామపెద్దలు ఫక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

బాల సదనాన్ని సందర్శించిన కలెక్టర్



పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆళ్లగడ్డ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ లోని బాలసదనం(చిల్డ్రన్స్ హోం)ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ సందర్శించారు. బాలసదన్‌లోని పిల్లల సంక్షేమం పై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు అందిస్తున్న సదుపాయాలు, విద్య, పోషక ఆహారం పై అధికారులు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితుల పై ఆరా తీశారు. మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమాధికారి లీలావతి, అధికారులు పాల్గొన్నారు.

సామూహిక వడిబియ్యం



అమ్మవారికి వడిబియ్యం సమర్పిస్తున్న మహిళలు

చాగలమర్రి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహికంగా వడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవీ మాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వెండి రథంలో అమ్మవారిని కొలువుదీరింప చేసి పల్లకి ఉత్సవం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ధర్మకర్త లక్ష్మణబాబు, కార్యదర్శి నవతాప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

రూ.5 లక్షల వెండి పీఠం వితరణ



చాగలమర్రిలో వెండిపీఠం అందజేస్తున్న దాతలు

చాగలమర్రి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి రూ.5 లక్షలు విలువ చేసే వెండి అమ్మవారి పీఠాన్ని వల్లంకొండు వేణుగోపాల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. 3.5 కేజీలతో వెండి పీఠాన్ని తయారు చేసి అమ్మవారి పీఠాన్ని విరాళంగా ఇచ్చారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ధర్మకర్త లక్ష్మణబాబు, కార్యదర్శి నవతాప్రసాద్, ఆర్యవైశ్యులు వినయ్ కుమార్, బాబు, శ్రీనివాసులు, మల్లికార్జున, మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

అవుకు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి అవుకు, కొలిమిగుండ్ల కాంట్రాక్ట్ ఉద్యోగులు వినతి పత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు మాట్లాడుతూ దాదాపు 13 ఏళ్లుగా సమగ్ర శిక్షలో తక్కువ వేతనానికే పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మంత్రి బీసీ సానుకూలంగా స్పందించి విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు కాంతారావు, సీఆర్‌పీలు రాజేష్, శ్రీనివాసులు, బాషా, అకౌంటెడ్ రామక్రిష్ణ, మెసెంజర్ బాలయ్య, ఐఈఆర్‌టీ బాలాజీ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన దిగుబడులు



రైతులకు సూచనలిస్తున్న డీడీవో చెన్నయ్య

శిరివెళ్ల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులను పాటిస్తే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని నంద్యాల జిల్లా వనరుల కేంద్రం డీడీవో చెన్నయ్య, రైతు శిక్షణా కేంద్రం ఏవో వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. శిరివెళ్లలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ, రసాయన ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 180 నాటు కోళ్లు మృతి



మృతి చెందిన నాటుకోళ్లు

బేతంచర్ల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) : బేతంచర్ల పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న నాటు కోళ్ల ఫారంలోకి రాత్రి కుక్కల దాడిలో 180 నాటు కోళ్లు చనిపోయాయి. దీంతో రూ 2.50 లక్షల నష్టం వాటిలినట్లు నాటు కోళ్ల ఫారం నిర్వాహకురాలు సుజాత శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు, స్థానికులు కోరారు.

ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి: మంత్రి బీసీ



ఎక్సరే మిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

అవుకు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొన్న మంత్రికి జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీస్ (డీసీహెచ్ఎస్) డాక్టర్ లలిత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అభినయ్ పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం ఆసుపత్రికి మంజూరు చేయించిన రూ. 28 లక్షల వైద్య పరికరాలను డాక్టర్లకు అందజేశారు. మంత్రి బీసీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రమపద్ధతిలో ఆసుపత్రులకు వైద్య పరికరాలను అందించటంతో పాటు ఖాళీలు లేకుండ వైద్య సిబ్బందిని నియమిస్తున్నామని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుండటంతో అధునాతన వైద్య పరికరాలను డాక్టర్లకు అందించామన్నారు. వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి కావలసిన సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, కళ్యాణ్ శ్రీనివాస్, ఇందిరాకళ్యాణి, జయరాముడు పాల్గొన్నారు.

రూ.5 కోట్లతో నూతన గ్రామీణ రహదారులు



పూర్తయిన ఉమ్మాయి పలె-పేట్నీకోట రహదారి

కొలిమిగుండ్ల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల- ఉమ్మాయిపల్లె, కొలిమిగుండ్ల, పేట్నీకోట రహదారులు రూ.5కోట్ల నిధులతో పూర్తి చేసినట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీకాంతరెడ్డి శుక్రవారం వెల్లడించారు. శిథిలావస్థలో ఉన్న పేట్నీకోట రహదారి 2015లో ఆర్‌అండ్‌బీ పరిధిలోకి రాగా మొదటి సారి రూ.2కోట్లు నాబార్డు నిధులతో పనులను పూర్తి చేశామన్నారు. ఇటిక్యాల-ఉమ్మాయిపల్లె రహదారి రూ.3కోట్లతో పూర్తి చేశామన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముగిసిన దత్త జయంతి వేడుకలు

ప్యాపిలి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సాయిబాబా మందిరంలో రెండు రోజుల పాటు జరిగిన దత్త జయంతి వేడుకలు శుక్రవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.